GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com


SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 15 -8-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# సైలెంట్ హార్ట్ ఎటాక్...!!

- యాంత్రిక జీవన విధానంలో పెరుగుతున్న గుండెపోట్లు
- మానసిక ఒత్తిడి, ఆహార అలవాట్లే ప్రధాన కారణం
- వయసుతో సంబంధం లేకుండా పెరుగుతున్న గుండె పోటు మరణాలు
- డయాబెటిక్ వ్యక్తుల్లో రెండు శాతం అధికం

క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి



గుండెపోటు అనేది ఒక ప్రాణాంతకరమైన వ్యాధి. ప్రస్తుత కాలంలో గుండెపోటుతో మరణిస్తున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. కొందరు డ్యాన్స్ చేస్తూ ప్రాణాలు కోల్పోతుంటే, మరికొందరు జిమ్‌లో వ్యాయామం చేస్తూ ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రస్తుత జీవనశైలి కారణంగా చిన్న వయస్సులోనే గుండెపోటుకు గురయ్యే వారి సంఖ్య అధికంగా పెరిగిపోతుంది.

**ఆహారపు అలవాట్లే గుండెకు హాని..**

ఆధునిక యుగంలో శుద్ధి చేయకుండా అనేక ఆహార పదార్థాల అమ్మకాలు పెరిగాయి. యాంత్రిక జీవనంలో మనం కూడా వాటి పట్ల ఎక్కువ మక్కువ చూపుతున్నాం. అందమైన ప్యాకింగ్‌లతో అందుబాటులో ఉన్న ఆహార పదార్థాల్లో అవసరానికి మించిన పంచదార, ఉప్పు, నూనెలు, కొవ్వుపదార్థాలు ఉంటాయి. ఫాస్ట్‌ఫుడ్ తినడం గుండె సమస్యలకు ముఖ్య కారణం.





# క్రిమినల్ గ్యాంగ్‌లకు ఆయుధాల విక్రయం

- నగరంలో బీహార్ వాసిని అరెస్ట్ చేసిన రాచకొండ ఎస్ఓటీ పోలీసులు
- మూడు కంట్రీమేడ్ పిస్టల్స్ స్వాధీనం
- పరారీలో అక్రమాయుధాల తయారీదారు
- వివరాలు వెల్లడించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు

2లో

## 11 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం...హత్య.

- నిందితుడుకి ఉరి శిక్ష విధింపు
- తప్పు చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదు
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



7లో

## సమన్వయంతో పనిచేయాలి

- వచ్చే మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలి
- వరద ముప్పు ప్రాంతాలలో బల్దియా కమిషనర్ పర్యటన

2లో

వాతావరణ శాఖ సూచనల మేరకు గ్రేటర్ పరిధిలో వచ్చే మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదానికి ఆస్కారం ఉన్న ప్రదేశాలపై నిరంతరం నిఘా పెట్టాలని జోనల్ సర్కిల్, వార్డు అధికారులను జీహెచ్ఎంసీ కర్ణన్ ఆదేశించారు. గురువారం రాజేంద్రనగర్ సర్కిల్‌లో జోనల్ కమిషనర్ శ్రీనివాస్

క్రైమ్ మిర్రర్
శుక్రవారం 15 -8-2025

# క్రిమినల్ గ్యాంగ్‌లకు ఆయుధాల విక్రయం



హైదరాబాద్‌లో గన్స్ విక్రయానికి ప్రయత్నిస్తున్న బీహార్ వాసిని అరెస్ట్ చేసి, మూడు కంట్రీమేడ్ పిస్టోళ్లను రాచకొండ ఎస్‌ఓటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను గురువారం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. బీహార్‌లోని ఔరంగబాద్, పథాన్వన్ ప్రాంతానికి చెందిన శివ్‌కుమార్ పదో తరగతి వరకు చదువుకున్నాడు. 2014లో పెండ్లి చేసుకొని గుజరాత్‌లోని సూరత్‌కు వెళ్లి అక్కడ బట్టల దుకాణంలో పనిచేశాడు. 2022లో హైదరాబాద్‌కు జీవనోపాధికోసం వచ్చి పెద్దచర్లపల్లి ప్రాంతంలోని పుకట్‌నగర్ కాలనీలో నివాసం ఉంటూ మేడిపల్లి ప్రాంతంలోని శ్రీకర ఫర్టిలైజర్ కంపెనీలో హమాలీగా చేరాడు. ఇదే ఏడాది జనవరిలో శివకుమార్‌ను గంజాయి చాక్లెట్లు విక్రయించడంతో చర్లపల్లి పోలీసులు పట్టుకొని ఎన్డీపీఎస్ యాక్ట్ కేసు నమోదు చేశారు. ఇదిలాఉండగా ఈనెల 6వ తేదీన రాఖీ పండుగకని తమ స్వగ్రామం వెళ్లాడు. అక్కడకు వెళ్లిన తరువాత తన బావ అయిన కృష్ణ పశ్వాన్‌తో కలిసి ఈజీగా మనీ సంపాదించేందుకు హైదరాబాద్లో ఆయుధాలు విక్రయించాలని ప్లాన్ చేశారు. కృష్ణ పశ్వాన్ బీహార్‌లో అక్రమాయుధాలను తయారు చేస్తుంటాడని, గతంలో ఆయుధాలు తయారు చేసే వద్ద పనిచేసి అనుభవం వచ్చిన తరువాత సొంతంగా తానే ఆయుధాలను తయారు చేస్తున్నాడని పోలీసులు వెల్లడించారు. ఇందులో భాగంగా కృష్ణ పశ్వాన్ మూడు కంట్రీ మేడ్ తుపాకులు, 10 లైవ్ రౌండ్స్ బుల్లెట్లు హైదరాబాద్‌లో విక్రయించేందుకు శివ్‌కుమార్‌కు అప్పగించాడు. ఈ క్రమంలో బీహార్ నుంచి రైల్లో హైదరాబాద్‌కు వాటిని శివ్‌కుమార్ తన వెంట తెచ్చుకున్నాడు. హైదరాబాద్‌లో వాటిని క్రిమినల్ గ్యాంగ్‌లకు విక్రయించాలని ప్లాన్ చేశాడు. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం మల్కాజిగిరి ఎస్‌ఓటీ పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందడంతో చర్లపల్లి లా అండ్ అర్డర్ పోలీసులతో కలిసి చర్లపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో శివ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకొని తనిఖీ చేశారు. దీంతో అతని వద్ద మూడు కంట్రీమేడ్ తుపాకులు లభ్యమయ్యాయి. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి, పరారీలో ఉన్న కృష్ణపశ్వాన్ కోసం గాలింపు చేపట్టారు. సమావేశంలో ఎస్‌ఓటీ డీసీపీ రమాణారెడ్డి, అదనపు డీసీపీ నర్సింహారెడ్డి, ఏసీపీ అంజయ్య, ఇన్‌స్పెక్టర్లు జానయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. కాగ, రాచకొండ కమిషనరేట్‌లో గన్ లైసెన్స్‌లు పొందిన వారి గూర్చి ఆరా తీస్తున్నట్లు సీపీ తెలిపారు.

# సమన్వయంతో పనిచేయాలి

రెడ్డి, డిప్యూటీ కమిషనర్, అధికారులతో కలిసి కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. జల్‌పల్లి చెరువుతో పాటు వరద ముప్పు ఉన్న ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. ట్రాఫిక్, విపత్తు బృందాలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. వరద నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటిని తొలగించాలన్నారు. వర్షాకాలంలో ట్రాఫిక్, విపత్తు స్పందన బృందాలు సమన్వయం చేసుకుంటూ జనజీవనానికి ఆటంకం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. గ్రేటర్‌లో దోమల నివారణకు డ్రోన్ స్ప్రేయింగ్ చేపడుతున్నట్లు జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ విభాగం అధికారులు తెలిపారు. కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ ఆదేశాల మేరకు అన్ని జోన్లు, సర్కిళ్లలో యాంటి లార్వా, యాంటి అడల్ట్ మస్కిటో కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి కేసులను తగ్గించేందుకు వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు 4.846 కాలనీల్లో నీటి నిల్వలు ప్రదేశాలు, చెరువులు, కుంటల్లో గాంబుషియా చేపలు, అయిల్ బాల్స్ విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. లోతట్టు ప్రాంతాలు, సెల్లార్లు, నిర్మాణ క్షేత్రాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తూ ఇండోర్ పైరిథ్రమ్ స్పేస్ స్ప్రే, లార్వల్ సర్వేలు చేపడుతున్నట్లు తెలిపారు. ఒక్కో జోన్‌కు ఒక్కో ఫ్లోట్ ట్రాష్ కలెక్టర్ల ద్వారా గుర్రపు డెక్కలను, కుళ్లిన మొక్కల వ్యర్థాలను తొలగిస్తూ దోమలు వృద్ధి చెందకుండా చూస్తుందన్నారు. లార్వా ఆపరేషన్లను జియో ట్యాగ్ చేశామని, దోమల నియంత్రణ విస్తృత చర్యలు చేపడుతున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు.

# బంజారాహిల్స్ పెద్దమ్మ గుడి కూల్చివేతపై హైకోర్టు కీలక ఆదేశాలు..!!

**హైదరాబాద్ :** బంజారాహిల్స్ పెద్దమ్మ గుడి కూల్చివేతపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రోడ్ నెం. 12 పెద్దమ్మ గుడి కూల్చివేతపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని జాగ్రత్తగా భద్రపర్చాలని అధికారులకు హైకోర్టు ఆదేశించింది. పెద్దమ్మ తల్లి విగ్రహం కూల్చివేతపై పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను ఈరోజు నెల 18కు వాయిదా వేసింది. కొన్ని రోజుల క్రితం అధికారులు బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లో ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయాన్ని కూల్చి వేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై ఇక్కడి స్థానికులు, హిందూ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశాయి. దీనిలో భాగంగానే ఇటీవల కుంకుమార్చాన పూజకు పిలుపునివ్వడంతో తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో ముందే అప్రమత్తమైన పోలీసులు.. ముందు జాగ్రత్తగా పెద్దమ్మ తల్లి ఆలయం దగ్గరగా భారీ ఎత్తున పోలీసులను మోహరించారు. గతంలో ఈ అంశంపై బండి సంజయ్ సైతం స్పందించారు. తెలంగాణలో బోనాల పండుగ సందర్భంగా బంజారాహిల్స్‌లోని పెద్దమ్మ గుడిని కూల్చడం పట్ల కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనను దారుణమైన చర్యగా అభివర్ణిస్తూ, దీని వెనుక రాజకీయ కుట్ర ఉందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఒక వర్గం ఓట్లను సంపాదించేందుకు కాంగ్రెస్ ఈ చర్యకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యంగా బీసీ రిజర్వేషన్ల విషయంలో తీవ్ర విమర్శలు చేశారు.





# ఘనంగా జెండా పండుగను జరుపుకుందాం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆగస్టు 15 శుక్రవారం ఉదయం 7 గంటలకు మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి తమ తమ విధిగా తప్పకుండా అందరూ హాజరు కాగలరు. జెండా ఆవిష్కరణ అనంతరం అందరూ వెంటనే మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేసే కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని మా యొక్క మనవి.. ఈ జెండా పండుగ స్వతంత్ర దినోత్సవ స్ఫూర్తిని చాటాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న ఎం ఎల్ ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అదే శానుసారం ఈ కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పత్రికా మిత్రులు అందరు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయగలరు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# శ్రీ విద్య పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం జులై 14 :** భద్రాచలం కూనవరం రోడ్ లో గల శ్రీ విద్యా పాఠశాల లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఎంతో ఘనంగా జరుపుకున్నారు. జన్మాష్టమి సందర్భంగా కొంతమంది విద్యార్థిని విద్యార్థులని శ్రీ కృష్ణుడు, గోపిక లు గా అలంకరించి మరియు పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ కలిసి కృష్ణాష్టమి వేడుకలను అంబరాన్ని తలపించేలా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపస్ ఇంచార్జి హన్సి వేమూరి మాట్లాడుతూ భద్రాచల పట్టణ ప్రజలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జి సాయి కృష్ణ,ఏ ఓ సంతోష్ , ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# నిరుపేద యువతి పెళ్లికి బియ్యం అందజేత



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణానికి చెందిన కొప్పుల మహేశ్వరి (20) అనే తల్లిదండ్రులు లేని నిరుపేద యువతి వివాహానికి కళావతి ఫౌండేషన్ ద్వారా గురువారం 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మహేశ్వరి తండ్రి బాలయ్య, తల్లి బాలమణి మృతి చెందారు. గత 12 సంవత్సరాల నుంచి మహేశ్వరిని మామ రామస్వామి చూసుకుంటూ వచ్చారు. మామ రామస్వామి కేఎల్ఐ కాలువలో పడి చనిపోవడంతో మహేశ్వరికి పెద్ద దిక్కుగా అమ్మమ్మ నిలిచింది. ఆరోగ్యం బాగా లేక అమ్మమ్మ చనిపోవడంతో మహేశ్వరి బాధ వర్ణనాతీతం. దీంతో ఆమెకు ఆసరాగా మేనమామ భార్య జ్యోతి దగ్గరికి తీసుకొని చూసుకుంటుంది. మహేశ్వరికి ఒక పెళ్లి సంబంధం కుదరడంతో ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు పడుతోంది. విషయం తెలుసుకున్న కళావతి ఫౌండేషన్ స్పందించి మహేశ్వరి పెళ్లికి 50 కేజీల బియ్యం అందజేశారు. అదేవిధంగా యువతి వివాహానికి దాతలు సహకరించాలని, తోచిన సహాయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సాయి, హరీష్, శశి, మణి గౌడ్, తేజ, శివ తదితరులు పాల్గొన్నారు.

# కొలిచలం బ్రహ్మయ్య అధ్వర్యం లో కుమ్మర శాలివాహన ప్రజాపతి ఆత్మీయ సమ్మేళనం

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** కొలిచలం బ్రహ్మయ్య అధ్వర్యం లో ఖమ్మంలో రాజ రాజేశ్వరి కన్వెన్షన్ హాల్ నందు కుమ్మర శాలివాహన ప్రజాపతి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డీజీపీ జుజ్జవరపు పూర్ణచంద్ర రావు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాలల్లో ఉండి కూడా కులం అభివృద్ధి కోసం పాటుపడుతూ కులం కి చేస్తున్న సేవలను గుర్తిస్తూ కొలిచలం జుజ్జవరపు పూర్ణ చంద్రరావు ని వారి కుటుంబ సభ్యులు ని అభినదించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ డిజిపి జుజ్జవరపు పూర్ణచంద్రరావు ని కొలిచలం బ్రహ్మయ్య కుటుంబ సభ్యులను మొల్లమాంబ కుమ్మర సంఘం వారు ఘనంగా సన్మానించారు.ఖమ్మం జిల్లా నుండి గ్రూప్ 1 ఉద్యోగం సాధించిన సంగెపు లక్ష్మి సాహితి ని మట్టిమనుషులు ఎడిటర్ నరసింహని టీవీ మూవీ ఆర్టిస్ట్ దరిపల్లి కోటయ్య దరిపల్లి వీరబాబు ని సన్మానం చేశారు.సంగెపు సూర్యారావు మల్లెల రామనాథం బాడిషా శంకర్రావు గుమ్మడిదల సుబ్బారావు కోదూరి వీరకృష్ణ ఎంపీపీ పొనుగోటి రత్నాకర్ వసంత రావు కొలిచలం గీత మొల్లమాంబ కుమ్మరి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చిలివేరు జనార్దన్ ప్రధాన కార్యదర్శి దరిపల్లి చంద్రశేఖర్ యువజన విభాగం అండ్ కన్వీనర్ జిల్లా అధ్యక్షులు దరిపల్లి వీరబాబు ఖమ్మం టౌన్ కోశాధికారి బాడీశ హరీష్ జిల్లా ప్రచార కర్త దరిపల్లి మహేష్ టౌన్ ప్రచార కార్యదర్శి కొలిచలం శ్రీకాంత్ సోమనపల్లి వీరబాబు రూరల్ మండల అధ్యక్షులు సోమనపల్లి శ్రీనివాసరావు వైరా మండల అధ్యక్షులు గుమ్మడిదల వెంకటనారాయణ మధిర మండల అధ్యక్షులు సిలువేరు బుచ్చిరాములు మధిర కార్యవర్గ సభ్యులు తిరుమలయపాలెం మండల అధ్యక్షులు కొలిచలం స్వామి కూసుమంచి మండల అధ్యక్షులు సోమనపల్లి వెంకటేశ్వర్లు కారేపల్లి మండల అధ్యక్షులు ఊరుకోళ్ళ సైదులు గౌరవ సలహాదారులు దునుకు యాలాద్రి ఎల్ఐసి వెంకటేశ్వరరావు తెలంగాణ విద్యవంతుల వేదిక నరేంద్ర బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పెరుగు వేంకట రమణ అన్ని కుల సంఘాల నుంచి వచ్చినటు వంటి ప్రముఖులు పాల్గొన్నారు.



# చల్లమల ఏ మొఖంతో తిరుగుతాడో చూస్తాం:దోటి

**చండూరు, క్రైమ్ మిర్రర్:** ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని విమర్శించే కనీస అర్హత చల్లమల్ల కృష్ణారెడ్డికి లేదని.... ఆయన మునుగోడు నియోజకవర్గంలో ఏ పార్టీ అని తిరుగుతాడో ఏ ముఖం పెట్టుకొని తిరుగుతాడో అది కూడా చూస్తామంటూ చండూరుకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత దోటి వెంకటేశ్ యాదవ్ హెచ్చరించారు. ఆయన గురువారం క్రైమ్ మిర్రర్ ప్రతినిధితో మాట్లాడారు. గత ఎన్నికల్లో పోలింగ్ ముందు కాడెత్తేసిన చల్లమలకు రాజకీయాల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. కార్యకర్తలను ఎలా చూసుకోవాలో అది మా పార్టీకి చెందిన వ్యవహారం అన్నారు. రాజగోపాల్ రెడ్డి కలియుగ దాన కర్ణుడు అని మానవత్వంతో అనేక సహాయాలు చేస్తూ వస్తున్నారని తెలిపారు. ఆయన చేసిన సహాయం ఏంటో ఒక్కసారి మీ కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకోవాలని చల్లమల కృష్ణారెడ్డికి హితవు పలికారు. తన కొడుకు పెళ్లి క్యాటరింగ్ కు డబ్బులు ఎగ్గొట్టి నానా మాటలు పడ్డ చల్లమల రాజగోపాల్ రెడ్డి గారి లాంటి వ్యక్తులతో పైన మాట్లాడడానికి సిగ్గుండాలి అన్నారు.

## భోసిలో చాకలి ఐలమ్మ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను అరెస్టు చేయాలి ? రావుల గంగాధర్



**తానూర్, ఆగష్టు 15(క్రైమ్ మిర్రర్):** నిర్మల్ జిల్లా తానూర్ మండలం భోసి గ్రామంలో భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దొరలపై వీరోచితంగా పోరాడిన చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయగా గత అర్ధరాత్రి దుండగులు విగ్రహన్ని ధ్వంసం చేశారు. ఇట్టి విషయాన్ని గ్రామస్తుల ద్వారా సమాచారం తెలుసుకున్న తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల గంగాధర్ వెంటనే జరిగిన విషయాన్ని ఎమ్మెల్యే రామారావ్ పటేల్ కి తెలుపగా ఎమ్మెల్యే, ఎస్సై కి సమాచారం అందజేయగా సంఘటనా స్థలానికి ఎస్సై చేరుకొని పరిశీలించి దుండగులను పట్టుకుంటామని వారన్నారు. గ్రామస్తులు భైంసా నాందేడ్ జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మధుసూదనుడు!

**ఆయన వెంటే మరి కొంత మంది నాయకులు..!**



**చండూరు, క్రైమ్ మిర్రర్ :** చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మునుగోడు నియోజకవర్గ ముఖ్య నేత యత్తపు మధుసూదన్ రావు కాంగ్రెస్ పార్టీలోకి దాదాపు చేరినట్లే. రెండు రోజుల క్రితమే ఆయన మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో సమావేశమయ్యారు. చండూరు మండలంలో కార్యకర్తలకు నాయకులకు అండగా ఉండి. వారిని మరింతగా ముందుకు తీసుకెళ్లాలని సూచించినట్లు విశ్వసనీయ సమాచారం. ఇక ఆయన కండువా కప్పుకోవడం లాంచన ప్రాయమే. త్వరలోనే వంద, రెండు వందల మందితో కాంగ్రెస్ లోకి చేరుతారు అన్నట్టుగా సమాచారం. అయితే ఆయన వెంట ఇతర ముఖ్య నాయకులు ఎవరు వెళ్తున్నారన్నది సర్వత్రా ఉత్కంఠగా మారింది.

# అవును మునుగోడులో నా ఎంట్రీ నిజమే

**చలమల్ల కృష్ణారెడ్డి**



**చండూరు, క్రైమ్ మిర్రర్:** మునుగోడు నియోజకవర్గం లో తన రీ ఎంట్రీ నిజమే అని కాంగ్రెస్ పార్టీ నాయకుడు చల్లమల కృష్ణారెడ్డి తెలిపారు. ఆయన క్రైమ్ మిర్రర్ ప్రతినిధితో మాట్లాడారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని పార్టీ పెద్దలను గౌరవించకుండా రివర్స్ అయ్యారు కాబట్టే తాను ఎంట్రీ ఇవ్వాల్సి వచ్చిందని స్పష్టత ఇచ్చారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించకుండా తన వెంట పార్టీలను మార్చే కార్యకర్తలకు, నాయకులకే ప్రాధాన్యమిస్తున్నారని. డబ్బున్న వారినే దగ్గరికి తీస్తున్నారని ఆరోపించారు.వచ్చే స్థానిక ఎన్నికల్లో కష్టపడ్డ కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత లభించాలని అన్నారు. నియోజకవర్గానికి నిధులు తెచ్చి అభివృద్ధి చేయాల్సింది పోయి. మంత్రి పదవి జాసులో పడి నిర్లక్ష్యం చేస్తున్నాడని విమర్శించారు. కేవలం సమీక్షలు చేస్తూ తన కార్యకర్తలతో పర్యటనలు మాత్రమే చేస్తున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ జెండాను కింద పడేసి వెళ్లినప్పుడు తానే ఆ జెండాను మోశానని తెలిపారు. మునుగోడు బిడ్డగా ఈ ప్రాంతంలో తాను తిరిగి ఎందుకు అన్ని రకాలుగా ఆస్కారం ఉందన్నారు. ఇది ఇలా ఉండగా ఈయన ములుగు నియోజకవర్గంలో తిరగడం పట్ల రేవంత్ రెడ్డి హస్తం ఉన్నట్టుగా ప్రచారం జరుగుతుంది.

## స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

**ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డ్కెరెక్టర్ మంజుల పత్తిపాటి**



**ఆలేరు, ఆగష్టు 14(క్రైమ్ మిర్రర్):** 2025 ఆగస్టు 15 న మన భారతదేశం స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటన్న సందర్భంగా మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డ్కెరెక్టర్ మంజుల పత్తిపాటి మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటం ఒక అలుపెరగని పోరాటం, ఎందరో త్యాగాలకు ప్రతీక. అహింస సిద్ధాంతాన్ని ఏకతాటిపై నడిపించిన గాంధీ, కోట్లాది మంది భారతీయుల్లో స్ఫూర్తిని నింపారు సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్ గురు వంటి ఎందరో యోధులు వారి ప్రాణాలు పణంగా పెట్టి స్వాతంత్రాన్ని సాధించారు ఇంకా ఎంతోమంది మహానుభావులు తమ జీవితాలను ధారపోశారు వారు ఎలాంటి స్వార్ధము లేకుండా దేశ ప్రగతి కోసం దేశ సంక్షేమం కోసం ముందడుగు వేశారు అని మన దేశ స్వాతంత్రం కోసం పాటుపడిన ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు నివాళి అర్పించడం మన అందరి కనీస బాధ్యత అని దేశ పురోగతికి దోహదపడే పర్యావరణ పరిరక్షణ, చట్టాన్ని గౌరవించడం, తోటి వారికి సహాయపడటం దేశం కోసం మంచి పనులు చేస్తామని ప్రతిజ్ఞ చేద్దాం అని మన దేశం మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుందాం అని అన్నారు అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## చల్లమల ఏ మొఖంతో తిరుగుతాడో చూస్తాం:దోటి



**చండూరు, క్రైమ్ మిర్రర్:** ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని విమర్శించే కనీస అర్హత చల్లమల్ల కృష్ణారెడ్డికి లేదని.... ఆయన మునుగోడు నియోజకవర్గంలో ఏ పార్టీ అని తిరుగుతాడో ఏ ముఖం పెట్టుకొని తిరుగుతాడో అది కూడా చూస్తామంటూ చండూరుకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత దోటి వెంకటేశ్ యాదవ్ హెచ్చరించారు. ఆయన గురువారం క్రైమ్ మిర్రర్ ప్రతినిధితో మాట్లాడారు. గత ఎన్నికల్లో పోలింగ్ ముందు కాడెత్తేసిన చల్లమలకు రాజకీయాల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. కార్యకర్తలను ఎలా చూసుకోవాలో అది మా పార్టీకి చెందిన వ్యవహారం అన్నారు. రాజగోపాల్ రెడ్డి కలియుగ దాన కర్ణుడు అని మానవత్వంతో అనేక సహాయాలు చేస్తూ వస్తున్నారని తెలిపారు. ఆయన చేసిన సహాయం ఏంటో ఒక్కసారి మీ కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకోవాలని చల్లమల కృష్ణారెడ్డికి హితవు పలికారు. తన కొడుకు పెళ్లి క్యాటరింగ్ కు డబ్బులు ఎగ్గొట్టి నానా మాటలు పడ్డ చల్లమల రాజగోపాల్ రెడ్డి గారి లాంటి వ్యక్తులతో పైన మాట్లాడడానికి సిగ్గుండాలి అన్నారు. పద్ధతి మార్చుకోకుంటే రోడ్లపై ఉడికించక తప్పదని హెచ్చరించారు.

## భారతదేశానికి భవిష్యత్తు "గాంధీ అంబేద్కర్" లా సమన్వయం

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ఆగస్టు 14:** భారత స్వాతంత్ర్యం గురించి మాట్లాడితే, మహాత్మా గాంధీ, డా. బిఆర్. అంబేద్కర్ పేర్లు తప్పక వస్తాయి. ఇద్దరూ సమానత్వం, న్యాయం, కులదురభిమానం లేకుండా బ్రతికే దేశం కోరుకున్నారు, ఆ వైపు అడుగులేసారు నేడు మనకు బాట చూపారు. తెలంగాణలో ఒక పిలుపు వినిపిస్తుంది జైభారత్ సామాజిక విప్లవ రణభేరి 100 సభల సమరం ఇది చరిత్రను మలుపు తిప్పుతుంది జైభారత్ ఉద్యమం 25 సంవత్సరాలుగా మతోన్మాదానికి-మనువాదనికి వ్యతిరేకంగా సాహిత్యం, ద్వారా సామాజిక న్యాయం కోసం నిత్యం ప్రజల్లో పోరాటాలు నిర్మిస్తూ... ఉద్యమిస్తున్నది జైభారత్. మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టింది అదే నేడు తెలంగాణ లో జైభారత్ సామాజిక విప్లవ రణభేరి రూపంలో, తెలంగాణ రాష్ట్రంలో భారతీయ విప్లవానికి కొనసాగింపుగా.. సాంఘీక విప్లవం విచ్చుకుంటుంది. యావత్ భారతదేశంలో గాంధీ గారు హింసకి వ్యతిరేకంగా, సత్యం మీద నమ్మకంతో పోరాడారు. గ్రామాలకు స్వయం పాలన రావాలని కోరుకున్నారు. "హరిజనోద్యమం" ద్వారా అంటరానితనాన్ని హృదయాల్లోంచి తీసేయాలని ప్రయత్నించారు. సమాజం అంత బంగి కావాలని కాంక్షిచాడు. గాంధీ– అంబేద్కర్ %–% ఇద్దరి మార్గాలు వేర్వేరు, కానీ లక్ష్యం ఒకటే. ఒకరు హృదయపరివర్తనతో సామాజిక సమానత్వాన్ని కోరుకోగా, మరొకరు చట్టపరమైన శక్తితో దానిని సాధించాలనుకున్నారు. భారత స్వాతంత్ర్య పోరాటం మరియు రాజ్యాంగ నిర్మాణంలో ఈ ఇద్దరి కృషి కలిసినప్పుడు మాత్రమే దేశం నిజమైన ప్రజాస్వామ్యంగా రూపుదిద్దుకుంది. నేడు కూడా గాంధీ%–%అంబేద్కర్ ఆలోచనలు మనకు మార్గదర్శకాలు. మన మనస్సుల్లో, మన చట్టాల్లో, ఈ విలువల ముఖ్యం. గాంధీ – అంబేద్కర్ రెండూ భారత సమాజానికి వెలుగు తెప్పించిన మహోన్నతులు వారి, ఆశయాలు ఒక్కట్టే దారులు వేరు అయినప్పటికీ, వారి స్వప్నం ఒకటే సమానత్వం, న్యాయం, మానవ హక్కుల పరిరక్షణ. గాంధీ గారి అహింసా, సత్యాగ్రహం భావనలు మన హృదయాలలో మార్పు తెచ్చే శక్తి. అంబేద్కర్ గారి చట్టపరమైన పోరాటం, న్యాయ పరిరక్షణ ఈ మార్పును సమాజంలో నిలుపునికి గురిచేస్తుంది. మన దేశాన్ని కలిసి నిర్మించడానికి ఈ రెండు మార్గాలు సున్నితమైన సమన్వయంతో ఇప్పుడు అత్యవసరం అవసరం. మనుషుల్లో విలువలు, ఆదర్శలు కనుమరుగయ్యే పరిస్థితి దేశంలో కమ్ముకుంటుంది.. ఇలాంటి తరుణంలో గాంధీ –అంబెద్కర్ లాంటి మహనీయుల జీవితాల నుండి సారాన్ని సంకల్ప దీక్షను పూనుకొని జైభారత్ సామాజిక విప్లవ రణభేరి తలపెట్టిన 100 సభలతో.. తెలంగాణ సబ్బండ ప్రజలు ఏకం చేయడానికి సాగుతున్న మరో స్వాతంత్ర సంగ్రామం...!







**ఖదిజ్ఞాసి గణేష్**
**గల్లా, న్యాయవాది**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**
**జైభారత్ ఎస్సీ పోరాట వేదిక**
**తెలంగాణ**

## చల్లమల కృష్ణారెడ్డిది రిఎంట్రీ కాదు రిటర్న్ ఎంట్రీనే

**కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు మేకల సాగర్ రెడ్డి**

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చల్లమల కృష్ణారెడ్డి మునుగోడు నియోజకవర్గం లో ఇచ్చేది ఎంట్రీ కాదని రీయంట్రీ మాత్రమేనని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు మేకల సాగర్ రెడ్డి అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. గతంలో కూడా తను నిండా 6 నెలలు పాటు పార్టీకి కష్టపడ్డాడో లేదో ఆశించిన సీటు దక్కలేదని బిజెపి పార్టీకి పోయినాడు అన్నాడు. అసలు అతన్ని కాంగ్రెస్ పార్టీ లో జాయినింగ్ ను ఎవరు ధ్రువీకరించారు అన్నారు. తనకు తాను కాంగ్రెస్ పార్టీ నాయకుడనని చెప్పుకుంటే సరిపోతుందా? అన్నాడు. ఇప్పుడు కూడా ఈ ప్రాంతంలో గుంపును పోగుచేసి స్వార్ధానికి వాడుకోవాలని చూస్తున్నాడే తప్ప మరొకటి కాదన్నారు. పార్టీకి కష్టపడ్డవాళ్లను గుర్తించే విషయం గురించి మాట్లాడతా ఉంటే సిగ్గేస్తుందన్నారు. గతంలో పార్టీకి సర్వస్వం ధారపోసిన వాళ్ళని రాహుల్ గాంధీ జోడో యాత్రకు సంఘీభావంగా జండా కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఆ కార్యక్రమం లో తను లేని కారణంగా కక్ష గట్టి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షునిగా రాసిన పేరును తొలగించి నాలుగైదు పార్టీలు మారిన వ్యక్తిని తీసుకుని మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించినప్పుడు తెలియదా కష్టపడ్డ వాళ్ళని గుర్తించాలని అన్నారు. ఈరోజు నీతులు చెబుతున్నాడు అన్నారు. రాజగోపాల్ రెడ్డి ఇచ్చిన మాటని నిలబెట్టుకోవాలన్నాడే తప్ప ముఖ్యమంత్రి గారిని గాని ఏ పెద్దలను ఎక్కడ కూడా అగౌరవంగా మాట్లాడలేదు అన్నాడు. చల్లమల కృష్ణారెడ్డి గతంలో మాత్రం మాజీ పీసీసీ అధ్యక్షులు మాజీ మంత్రివర్యులను పార్టీ పెద్దలను ఎంత అసభ్యకరంగా సోషల్ మీడియాలో ప్రచారం చేసినాడో సమాజానికి అంతా తెలుసున్నారు. ములుగు ప్రాంతంలో తన రియల్ దందా కోసం ప్రభుత్వ భూములను కబ్జా చేయడం కోసం తిరిగి నాడే తప్ప ముఖ్యమంత్రి గారి పేరు వాడుకొని బ్లాక్ దందాని కప్పిపుచ్చుకోవాలని చూస్తున్నాడే తప్ప మరొకటి కాదన్నారు.





# తునికి పోచమ్మ హుండీ లెక్కింపు

**నాలుగు నెలల 19 రోజుల ఆదాయం రూ.743345**

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 14:** మెదక్ జిల్లా, కౌడిపల్లి మండలంలోని తునికి గ్రామంలో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు గురువారం జరిగింది. దేవాదాయ శాఖ ఈఓ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ హుండీ ని లెక్కించారు. గత నాలుగు నెలల 19 రోజులలో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. రూ.624825 లు నోట్ల రూపంలో వచ్చాయి. రూ.118520 లు కాయిన్స్ రూపంలో భక్తులు సమర్పించారు. మొత్తం రూ. 743345 ల కానుకల రూపంలో భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

# అక్రమ గోవుల రవాణా అడ్డగించిన పుట్టపాక బిజెపి నాయకులు



**సంస్థాన్ నారాయణపూరం, ఆగష్టు 14(క్రైమ్ మిర్రర్):** ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్టం విజయవాడ చుట్టుపక్కల ప్రాంతం నుండి కొనుగోలు చేసిన 10 గోవులని అక్రమంగా టాటా ఏసీ ఏపీ 39 యువి 1739 గల వాహనంలో గురువారం కొందరు వ్యక్తులు, మునుగోడు, పుట్టపాక, నారాయపూర్, మీదుగా హైదరాబాద్ ఇబ్రహీంపట్నం లో ఉన్న కాబేలాలకు తరలిస్తున్నరాని సమాచారం తెలుసుకొని పుట్టపాక బీజేపీ నాయకులు, కార్యకర్తలు,స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్థానిక పోలీస్ సిబ్బంది పుట్టపాక గ్రామానికి వచ్చి తనిఖీ చేసి ఎలాంటి అనుమతి పత్రాలు లేవని తెలుసుకొని వాహన డ్రైవర్ పై కేసు నమోదు చేసి గోవులను యాదాద్రి జిల్లా రాజాపేట మండలం చల్లూరు గోశాల కి తరలించడం జరిగింది. ఈ విషయమై బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు మాట్లాడుతూ, గోవుల అక్రమ రవాణాకు మునుగోడు, నారాయణపురం మండలలు రాజమర్గంలా తాయారైయిందని అన్నారు. అధికారులు గోవులను తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# కామ్రేడ్ రాసాల వెంకటేశ్ స్ఫూర్తితో ప్రజా పోరాటాలను కొనసాగిస్తాం

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**

**భువనగిరి, ఆగష్టు 14(క్రైమ్ మిర్రర్):** బస్వాపురం గ్రామ సమస్యలతో పాటు భువనగిరి డివిజన్ వ్యాప్తంగా రైతాంగానికి సాగు నీరు అందించాలని, నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని, రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన అనే ఉద్యమాలకు నాయకత్వం వహించి ముందుండి పనిచేసి ప్రజా నాయకుడు అమరజీవి కామ్రేడ్ రాసాల వెంకటేష్ మృతికి సిపిఎం పార్టీకి, పజా ఉద్యమాలకు తీరని లోటని వారి స్ఫూర్తితో ఎర్రజెండా రాజ్యం కోసం ప్రజా ఉద్యమాలను ఉధృతంగా కొనసాగిస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా తెలియజేసినారు. గురువారం భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలో అమరజీవి కామ్రేడ్ రసాల వెంకటేశ్ తొమ్మిదవ రోజు కార్యక్రమం సందర్భంగా సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంతాప సభ గ్రామ శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్ అధ్యక్షతన జరగగా. సభకు ముందుగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించి సంతాపాన్ని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏషాల అశోక్ , సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, ఐలు జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు



డా.బొల్లెపల్లి కుమార్, మామిడి వెంకట్ రెడ్డి, డిబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ దూదిమెట్ల రాజేశ్వరి, సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పాల్గొని మాట్లాడగా.ఇంకా ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ , కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, పాండాల మైసయ్య, మధ్యపురం బాల్ నరసింహ, గ్రామ నాయకులు ఉడుత విష్ణు, నరాల చంద్రయ్య, ఉడుత వెంకటేష్, నరాల కృష్ణ, నరాల వెంకటేష్, ముత్తిరెడ్డిగూడెం శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ తోపాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్టు అప్రజాస్వామికం

**తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా దిందా గ్రామ పోడు రైతుల అక్రమ అరెస్టులను అడ్డుకున్న బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఇతర నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్వి, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల రాజ్యంలో రాక్షస పాలన చేయడాన్ని సహించమని అన్నారు. పోడు భూములను పరిరక్షించడం, రైతుల పక్షాన నినదించడం, రైతు కూలీల అక్రమ అరెస్టులను వ్యతిరేకించడం లాంటివి కాంగ్రెస్ ప్రభుత్వంలో నేరమా అని ఆయన ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వానికి పోడు భూముల రైతులపైన చిత్తశుద్ధి లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలంటూ రోడ్డెక్కిన రైతన్నలకు మద్దతు తెలపడమే బిఆర్ఎస్ నాయకులు చేసిన తప్పా? రైతుల చేతులకు బేడీలు వేయడం, అక్రమంగా అరెస్టులు చేయడమే ఇందిరమ్మ



రాజ్యమా? అని గణేష్ ప్రశ్నించారు. కౌటాల పోలీస్ స్టేషన్లో నిర్బంధించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను, ఇతర బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, పెరుమాండ్ల కృష్ణ, అనిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో కొత్త మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలి

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో మహిళల కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని మండల ఏపిఎం పి.శోభారాణి తెలిపారు. మండల కేంద్రంలోని మహిళా సమైక్య మందిరంలో ప్రత్యేక ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ సంఘాలలో సంఘంలో లేని వారిని కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలి వృద్ధ మహిళలు 60 సంవత్సరాలు పైబడిన వారి మహిళలను సంఘాలు ఏర్పాటు, కిషోర్ బాలికల సంఘాల ఏర్పాటు, దివ్యాంగుల (పి డబ్ల్యు డి) సంఘాలు చేయాలని ఆమె సూచించారు. అనంతరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తరుణ్ కుమార్ మాట్లాడుతూ ఈ సీజన్లో సీజనల్ వ్యాధుల గురించి మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో మండల సమైక్య అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారి మరియు గ్రామ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారులు ఉపాధ్యక్షులు మండల సీసీలు సత్యనారాయణ, సావిత్రి, సత్యం, నాగమణి, శ్రీశైలం, అకౌంటెంట్ గీత, ఆపరేటర్ పద్మ ,వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకామాయి కాలనీలో శ్రీ సద్గురు సాయినాధ విగ్రహ ప్రతిష్టాపన

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ రవీందర్ రెడ్డి**

**బాలానగర్, ఆగస్ట్ 14 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ ద్వారకామాయి కాలనీలో శ్రీ సద్గురు సాయినాధ మహారాజ్ స్వామీ వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# సామ్రాజ్యవాద అమెరికాకు మోడీ తలంచోద్దు





మాజీ ఎమ్మెల్సీ, మాజీ కేంద్ర కమిటీ సభ్యులు: చెరుపల్లి సీతారాములు

**చౌటుప్పల్, ఆగస్టు 14, (క్రైమ్ మిర్రర్):** భారత్ పై అమెరికా సుంకాలతో తీవ్ర నష్టం వస్తుందని సామ్రాజ్యవాద అమెరికాకు భారత్ తలొంగొద్దని సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన చౌటుప్పల మండల, మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో గురువారం సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పాల్గొని మాట్లాడారు. అమెరికా భారత్ పై వేస్తున్న సుంకాలకు వ్యతిరేకంగా పోరాడాలని చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. అమెరికా 50% సుంకాలను మోపిందని ఇప్పటికే ఎగమతులు పడిపోయాయని అన్నారు. సుంకాల భారంతో విదేశాల్లో భారతీయ వస్తువులను ఎక్కువ ధరకు అమ్మాల్సి వస్తుందని అన్నారు. దీంతో కొనుగోలు లేక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని వివరించారు. అమెరికా సుంకాలతో ఐటీ పరిశ్రమ పడిపోయిందని అన్నారు. అమెరికాకు ఎగుమతి చేసే వస్తువుల పై 50% సుంకాలు విధిస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. కానీ అమెరికా నుంచి భారత్ కు దిగుమతి అయ్యే వస్తువులపై జీరో సుంకాలు ఉండాలంటూ మోడీ ప్రభుత్వం పై ట్రంపు ఒత్తిడి తెస్తుందని విమర్శించారు. అమెరికా ఆంక్షలు విధిస్తుంటే మోడీ ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. ఇది దేశానికి అవమానకరమని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి లొంగిపోవడం సమంజసం కాదని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం సిపిఎం పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం, బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, రాగిరి కిష్టయ్య, చీర్క సంజీవరెడ్డి, అంతటి అశోక్, తడక మోహన్, ఆదిమూలం నందీశ్వర్, కొండే శ్రీశైలం, శ్రీను, బాతరాజు దశరథ, పొట్ట శ్రీను, భావనలపల్లి స్వామి, సప్పిడి శ్రీనివాసరెడ్డి, తొర్పునూరు మల్లేశం, సుదర్శన్, సంజీవదపాల్గొన్నారు.

# చదువుకుంటే అన్ని సాధించవచ్చు



చౌటుప్పల మున్సిపల్ కమిషనర్: గుత్తా వెంకటరామ్ రెడ్డి

**చౌటుప్పల్, ఆగస్టు 14, (క్రైమ్ మిర్రర్): :** లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కస్తూర్బా స్కూల్లో చిక్క శ్రీను సహకారంతో జాతీయ క్రీడలకు ఎంపికైన విద్యార్థినీలకు చౌటుప్పల మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామ్ రెడ్డి చేతుల మీదుగా టీ షర్టులు, షూస్, అందజేశారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ వెంకటరామ్ రెడ్డి మాట్లాడుతూ... చదువుకుంటే అన్ని సాధించవచ్చు అని మన భవిష్యత్తు మారుతుందని అన్నారు. చదువు అనేది జ్ఞానాన్ని, నైపుణ్యాలను పెంచుతుంది, తద్వారా మంచి ఉద్యోగాలు, మెరుగైన జీవనశైలిని పొందడానికి సహాయపడుతుందన్నారు. చదువుకోవడం వల్ల వ్యక్తిగతంగా ఎదగడానికి, సమాజంలో మంచి స్థానం సంపాదించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా బాగా చదువుకోవడం ముఖ్యం అని అన్నారు. విద్యార్థినిలు సాధించలేనిది ఏమీ ఉండదని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల నందు ఎంతో ప్రావీణ్యమున్న ఉపాధ్యాయులు ఉంటారని, వారు చెప్పిన విధంగా విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలను సాధించి, తల్లిదండ్రుల, స్కూల్ పేరును నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షులు తిరందాజ్ జగన్నాథ్, కార్యదర్శి అతహర్ పాషా, కోశాధికారి సిలివేరు మంగయ్య, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్, ఉప్పు ఆంజనేయులు, చింతల ప్రభాకర్ రెడ్డి, సంపూర్ణ చారి, కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.





# న్యాయవ్యవస్థ పట్ల మా పార్టీకి సంపూర్ణ విశ్వాసం ఉంది

**-టీజేఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్,**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** న్యాయవ్యవస్థ పట్ల మా పార్టీకి సంపూర్ణ విశ్వాసం ఉందని షేక్ సర్దార్ హుస్సేన్ తెలిపారు.నిన్న ఖమ్మంలో మీడియాతో అయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తెలంగాణ రాష్ట్రంలోని ఇద్దరు ఎమ్మెల్సీలపై ఇచ్చిన తీర్పు అందరికీ తెలిసిందే ప్రొఫెసర్ కోదండరాం అమిర్ అలీ ఖాన్ ను తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారుడుగా కోదండరాం మూడు కోట్ల మందిని ఒంటిచేత్తో నడిపించారు.అదేవిధంగా సామాజిక ఉద్యమంలో పలుమార్లు అరెస్టు కూడా అయ్యారు.ఆయన త్యాగం వెలకట్టలేనిది సామాజిక కోణం నుంచి పరిశీలించినప్పుడు కోదండరాం నేపథ్యం సామాన్యుడికి కూడా అర్థమవుతుంది. అదేవిధంగా అమిర్ అలీ ఖాన్ పాత్రికేయుడుగా తెలంగాణ ఉద్యమంలో అనేక కార్యక్రమాలలో పాలుపంచుకొని తెలంగాణ రాష్ట్ర సాధనకు భావాజాల వ్యాప్తికి ఎంతో కృషి చేశారు.ఆ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావత్ క్యాబినెట్ కూడా వారి ఉభయుల పేర్లను గవర్నర్ కి సిఫార్సు చేసి ఎమ్మెల్సీ పదవులు కట్టబెట్టారు.సంవత్సరం పూర్తయిన తర్వాత సుప్రీంకోర్టు తీర్పు మూలంగా మళ్లీ ఎన్నికలు జరపవలసి రావటం విచారకరం ఏదేమైనా న్యాయస్థానం తీర్పుకు కట్టుబడి మా పార్టీ శ్రేణులు ఉంటారని పత్రికాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాం.తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ టీజెఎస్ బోనకల్ మండల అధ్యక్షులు బీరెల్లి వాసు పాల్గొన్నారు.

# లార్డ్స్ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధా, గోపికల వేషధారణలో సందడి చేశారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాలల చైర్మన్ సిద్దల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాలకు చాటి చెప్పడం మన కనీస కర్తవ్యమని శ్రీకృష్ణ భగవానుడు బోధించిన భగవద్గీతను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లాస్ట్ డైరెక్టర్ సిద్ధాల శ్రీలత డిన్ సతీష్ లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ భానూరు శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ మాత పోచమ్మ బోనాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని శ్రీమాతా పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మరియు బోనాల కార్యక్రమాల్లో గురువారం కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు జైపాల్ యాదవ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు శ్రీశైలం, సత్యం, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడు, కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భావాండ్ల మధు, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్, శ్రీధర్, భగత్ సింగ్, ప్రదీప్, ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల భవనం త్వరగా పూర్తి చేయాలి

**అక్రమ మదర్సాలపై చర్యలు తీసుకోవాలి : రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బడంగ్పేట్ గ్రామ ప్రభుత్వ పాఠశాలను తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ మెంబర్ చారకొండ వెంకటేష్ సందర్శించారు. ఈ సందర్భంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి పాఠశాల నూతన భవన నిర్మాణం చాలా కాలంగా మధ్యలో ఆగిపోయి ఉందని, విద్యార్థుల సౌకర్యార్థం దాన్ని తక్షణమే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బాలాపూర్ మండలంలోని సుల్తాన్పూర్ గ్రామంలో అక్రమంగా నడుస్తున్న మదర్సాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, వాటిని వెంటనే తొలగించడమే కాక, అక్రమంగా నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన వినతిపత్రం ద్వారా ఎడ్యుకేషన్ కమిషన్ మెంబర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో సైదులు, ప్రవీణ్ గౌడ్ స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# వినాయక చవితి నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**౦ కె పి హెచ్ బి సీఐ ఎస్. రాజశేఖర్ రెడ్డి**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 14 (క్రైమ్ మిర్రర్) :** వినాయక చవితి నవరాత్రులు సమీపి స్తున్న వేళ శాంతి భద్రతల పరిరక్షణకు కెపిహెచ్బి పోలీసులు సిద్ధమవుతున్నారు. కేపిహెచ్ బి సీఐ రాజశేఖర్ రెడ్డి భద్రతా ఏర్పాట్లపై గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా మండపాల సంఖ్య పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని, అన్ని కమిటీలను ముందుగానే అప్రమత్తం చేస్తూ సీఐ, స్వయంగా భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలో కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ సీఐ ఎస్. రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన ముందస్తు వినాయక చవితి శాంతి సమావేశం వివిధ మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు తోకలసి నిర్వహించారు. ఈ సమావేశంలో, వినాయక చవితిఉత్సవాలను ప్రశాంతంగా, శాంతి యుత వాతావరణంలో జరుపుకోవాలని, నిర్వాహకులు, ప్రజలు పోలీసుల సూచ నలు పాటించాలని, ముఖ్యంగా మండ పాల నిర్వాహకులు పోలీసులతో సహక రించాలని సీఐ రాజశేఖర్ రెడ్డి కోరారు. ముఖ్యంగా మండపాల ఎత్తు, పొడవు, వెడల్పు, విగ్రహాల పూర్తి సైజును పోలీసులకు ముందుగానే తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఐ ఎస్.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని మండపాల నిర్వాహకులు పోలీస్ నిబంధనలను తప్పనిసరిగా పాటించా లని, పండుగ వేళ ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు తలెత్తకుండా చూడాలని స్పష్టం చేశారు. విద్యుత్ పనులను అనుభవజ్ఞులైన ఇంజినీర్లచే నిర్వహించాల్సిందిగా. షార్ట్ సర్క్యూట్ల నివారణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవా లని తెలిపారు. మండపల వద్ద నూనె దీపాలు వెలిగించినపుడు ఎలాంటి ప్రమాదం జరగకుండా.. అవసరమైన ఏర్పాట్లు ఉంచాలని సూచించారు. మండ పాల వద్ద ఎలాంటి పేలుడు పదార్థాలు, మత్తు పదార్థాలు, జూదం, డీజే సిస్టమ్లు వాడరాదని, తప్పనిసరిగా సీసీటీవి కెమె రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం ఎస్సైలు మాట్లాడుతూ ప్రజలకు, మండపాల నిర్వాహకులకు కొన్ని సూచనలు చేశారు. ప్రజలు, మండపాల నిర్వాహకులు అందరూ కలిసి శాంతియు తంగా పండుగను జరుపు కోవాలని, మండపాల నిర్వాహకులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలన్నారు. పోలీసులు పేర్కొన్న సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. ఈ సమావేశంలో ఎస్ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ లో పోలీసులతో కలిసి జాతీయ జెండా ఏర్పాటు చేయడం హర్షణీయం

**౼ బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్**

**కూకట్ పల్లి, ఆగస్ట్ 14 (క్రైమ్ మిర్రర్) :** భారత దశ 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ కె పి హెచ్ బి పోలీస్ స్టేషన్ ముందు ఎస్సై శ్రీనివాస్ యాదవ్, ఇతర పోలీస్ సిబ్బంది, బీజేవైఎం నాయకులతో కలిసి జాతీయ జెండాను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఇంటి మీదనే కాకుండా ప్రతి కార్యాలయంలో జాతీయ జెండాను ఏర్పాటు చేసుకుని జాతి ఐక్యతను చాటాలని అన్నారు. స్వాతంత్రం కోసం పోరాటం చేసిన పోరాట వీరుల చరిత్రను, అలాగే బ్రిటిష్ బాని సత్వపు రోజుల నుండి స్వేచ్ఛ వాయువులు పీల్చుకునే రోజుల వరకు సాగిన స్వాతంత్ర సమర చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. అందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమాన్ని తీసుకొచ్చి ప్రతి ఒక్కరినీ జాతీయ నిర్మాణంలో భాగస్వామ్యులను చేస్తున్నారని అన్నారు. ఈ



కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామకృష్ణారెడ్డి, సందీప్, నాయకులు విశాల్, జయరాం, పవన్, రంజిత్, మహిళా కానిస్టేబుల్ సంగీత, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 11 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం...హత్య.

**నల్లగొండ(క్రైమ్ మిర్రర్)::** నల్లగొండ జిల్లా కేంద్రంలో 2013 ఏప్రిల్ 28న, వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 11 ఏళ్ల మైనర్ బాలికపై, మన్యంచెల్కలోని హైదరా?న్ గూడలో అత్యాచారం చేసి, చున్నీతో ఉరి వేసి చంపి, మురికి కాలవలో పడేసిన కేసులో నిందితుడు అయిన మహమ్మద్ ముక్రం పైన మృతురాలి తండ్రి పిర్యాదు మేరకు, నల్లగొండ వన్టౌన్ పోలీస్ స్టేషన్ లో యూ/ఎస్ 376-ఎ, 302, 201 ఐపీసీ సెక్షన్లతో పాటు, పోక్సో చట్టం 2012 లోని సెక్షన్ 6 కింద కేసు నమోదు చేసి పూర్తి దర్యాప్తుతో, పోలీసులు కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసారు. కేసు వివరాలను పరిశీలించిన ఎస్సి/ఎస్టీ కోర్టు%ు% అత్యాచారం,పోక్సో కేసుల కోర్ట్ నిందితునికి దోషిగా నిర్ధారించింది. తీర్పులో భాగంగా మర్డర్ కేసులో మరణ శిక్ష, పోక్సో కేసులో మరణశిక్ష (డబల్ డెత్ పెనాల్టీ)తో పాటు న్యాయమూర్తి 1,10,000 రూపాయల జరిమానా విధించారు. అంతే కాకుండా బాధిత కుటుంబానికి 10 లక్షల పరిహారం ప్రకటించారని, నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, తప్పు చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదన్నారు. అలాగే ఎలాంటి కేసులో అయిన సాక్షులను భయపెట్టడం గాని, తప్పుదోవ పట్టించడం గాని, రాజీపడాలని ఎవరైనా ఒత్తిడి చేస్తే పోలీస్ వారి దృష్టికి తీసుకురావాలన్నారు. వారిపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఇలాంటి పోక్సో కేసులలో ప్రభుత్వమే, పరిహారం చెల్లిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కేసులో సరైన సాక్ష్యదారాలు సేకరించి, కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి, నిందితునికి శిక్షపడే విధంగా చేసిన, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ డిఎస్పి విజయ కుమార్, ప్రాసెక్యూషన్ కు సహకరించిన నల్లగొండ డిఎస్పీ శివరాంరెడ్డి, వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ గుత్తా వెంకట్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ కందుగుల శ్రీవాణి, దామోదరం శ్రీవాణి, వేముల రంజిత్ కుమార్, సిడివోస్ వెంకటేశ్వర్లు, రాంబాబు, లైజన్ అధికారులు, పి.నరేందర్, ఎన్.మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ పోలీసు కార్యాలయంలో అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా నిందితునికి మరణ శిక్షపడే విధంగా కృషి చేసిన పోలీసు అధికారులకు, పబ్లిక్ ప్రాసెక్యూటర్లకు, మృతురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థపై పూర్తి నమ్మకం, విశ్వాసం ఈ తీర్పుతో కలిగిందని హర్షం వ్యక్తపరిచారు.



## ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఇంచార్జ్ హజ్రత్ ముల్లాను మర్యాదపూర్వక కలిసిన గొల్ల జాన్

**కూకట్ పల్లి, ఆగస్ట్ 14 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ నాయకులు నూతనంగా నియమితులైన రాష్ట్ర ఇన్‌చార్జ్ అఫ్రోజ్ ముల్లాను తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యు ఐ నాయకుడు గుల్లజాన్ ఆధ్వర్యంలో గురువారం గాంధీ భవన్‌లో సాదరంగా స్వాగతించారు. అనంతరం గొల్ల జాన్ రాష్ట్రంలో ఎన్ ఎస్ యు ఐ ప్రస్తుత పరిస్థితిని ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ గత దశాబ్దంలో సవాలుతో కూడిన సమయాల్లో కూడా సంస్థకు సేవలందించిన మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో అంకితభావంతో పనిచేసే కార్మికులకు గుర్తింపు ఇవ్వాలని కోరారు. ఎన్ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి జీ నాయకత్వంలో తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు.

## వితరాల్లో దేశభక్తిని పెంపొందించేందుకే హర్ ఘర్ తిరంగ్ యాత్ర

**మాధవరం కాంతారావు**




**కూకట్ పల్లి, ఆగస్ట్ 14 (క్రైమ్ మిర్రర్) :** 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లి జేఎన్టీయూ సిగ్నల్ నుండి కూకట్ పల్లి హుడా ట్రక్ పార్క్ వరకు స్వచ్ఛభారత్ అభియాన్ అధ్యక్షుడు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో మార్చ్ ఫర్ ది నేషన్ పేరిట హర్ ఘర్ తిరంగ యాత్ర ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావు పాల్గొన్నారు. పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు, ఎన్ సీ సీ క్యాడెట్స్ 1000 మీటర్ల జాతీయ జెండాని పట్టుకొని భారత్ మాతాకీ జై అంటూ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడుతూ భారత ప్రధాని మోడీ పిలుపుమేరకు గత కొన్ని సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా కుల మతాలకు, ప్రాంతాలకు, అతీతంగా తిరంగా యాత్ర నిర్వహిస్తున్నారని ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువకుల్లో, విద్యార్థులలో దేశభక్తి పెంపొంది భావితరాలకు దేశభక్తి కలుగుతుంది అని తెలిపారు.

# ఎడారి దేశంలో ఆగిన మరో తెలంగాణవాసి గుండె చప్పుడు!

**యాజమాన్య సహకారంతో మృతదేహాన్ని కుటుంబానికి అప్పగించిన జిడబ్ల్యూఏసి సంస్థ**







**కరీంనగర్, ఆగస్టు 14,(క్రైమ్ మిర్రర్):** సౌదీ అరేబియాలో జీవనోపాధి కోసం వలస వెళ్లిన మరో తెలంగాణ కార్మికుడు గుండెపోటుతో మరణించిన విషాద సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం దేశాయిపేట గ్రామానికి చెందిన అలుకపల్లి అంజయ్య (60), తండ్రి పేరు నర్సయ్య, గత కొంతకాలంగా సౌదీ అరేబియాలో కూలీగా పని చేస్తున్నారు. జూలై 24, 2025 గురువారం నాడు, రోజువారీ పనిలో పాల్గొన్న అంజయ్య, అకస్మాత్తుగా ఛాతిలో నొప్పి వచ్చిన అనంతరం కుప్పకూలిపోయారు. వెంటనే తోటి కార్మికులు ప్రథమ చికిత్స అందించి సమీప ఆసుపత్రికి తరలించినప్పటికీ, చికిత్సకు ముందే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. ఈ ఘటనను ఆయన ఉద్యోగ యజమాని వెంటనే కుటుంబ సభ్యులకు తెలియజేసిన తరువాత, జిడబ్ల్యూఏసి (గల్ఫ్ వర్కర్స్ అవేర్‌నెస్ సెంటర్) సంస్థ అధ్యక్షుడు అబ్దుల్ రఫిక్ కి సమాచారం అందించబడింది. వెంటనే స్పందించిన జిడబ్ల్యూఏసి సభ్యులు %-% జడి మల్లయ్య, మహమ్మద్ ఫారూక్, జవ్వాజి మల్లేశం మరియు మహబూబ్ నగర్ శంకర్ అన్న సహకారం తో%-% మృతదేహం తరలింపు కోసం అవసరమైన అన్ని పత్రపూరణా ప్రక్రియలు పూర్తి చేసి, ఆగస్టు 14, 2025 న మృతదేహాన్ని స్వదేశానికి పంపించారు. హైదరాబాద్ విమానాశ్రయం నుండి మృతుడి స్వగ్రామానికి మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు ఉచిత అంబులెన్స్ ఏర్పాటు చేయాలని జి డబ్ల్యూఏసి సభ్యుడు మహమ్మద్ ఫారూక్, తెలంగాణ రాష్ట్ర ఎన్నారై సెల్ అధికారి చిట్టి బాబు సార్ ని అభ్యర్థించారు. దీనికి సానుకూలంగా స్పందించిన చిట్టి బాబు సార్ వెంటనే అంబులెన్స్‌ను అందుబాటులోకి తెచ్చారు. అంత్యక్రియలు శుక్రవారం, చొప్పదండి మండలం దేశాయిపేట గ్రామంలో నిర్వహించబడనున్నాయి. ఈ ప్రక్రియలో జెద్ద కౌన్సిలేట్, సౌదీ కఫీల్,,ఇతర అధికారులు అందించిన సహకారానికి డబ్ల్యూఏసి సౌదీ అరేబియా శాఖ తరపున అధ్యక్షుడు అబ్దుల్ రఫిక్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అలాగే, మృతుడి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు కనీసం రూ. 5 లక్షల సహాయం అందించాలని, అన్ని విధాలుగా ప్రభుత్వం మద్దతుగా నిలవాలంటూ జి డబ్ల్యూఏసి సంస్థ విజ్ఞప్తి చేసింది.

# పురానాపూల్ వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ నది..



హైదరాబాద్ : హిమాయత్ సాగర్ నిండు కుండలా మారడంతో.. ఆ ప్రాజెక్టు 11 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. దీంతో మూసీ నదికి వరద పోటెత్తింది. పురానాపూల్ వద్ద మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. అక్కడున్న శివాలయంలోకి భారీగా వరద నీరు రావడంతో.. ఆ ఆలయం పూర్తిగా మునిగిపోయింది. పురానాపూల్ పరివాహక ప్రాంతాన్ని కూడా వరద నీరు ముంచెత్తింది. జియగూడ బైపాస్ రోడ్డుపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో.. పురానాపూల్ నుంచి లంగర్‌హౌజ్ వైపునకు రాకపోకలు నిలిపివేశారు. పురానాపూల్ వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆసిఫ్‌నగర్ మండల రెవెన్యూ అధికారి ఎస్ జ్యోతి పురానాపూల్ ప్రాంతాన్ని పర్యవేక్షించారు. వరద ఉధృతి మరింత పెరిగితే మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.